జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 20-6-2025
పేజీలు : 9

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**అంతర్గాం, జూన్ 19:** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తెలంగాణా ప్రభుత్వ ధ్యేయమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. గురువారం ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాటు ప్రజలను వంచించి పాలించిందే కానీ ఇళ్లులేని పేదలకు సొంతింటి కలను నెరవేర్చలేదని ఆరోపించారు. సీఎం రేవం త్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిర మ్మ ఇండ్లను మంజూరు చేయడంతో పాటు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ప్రభు త్వం చేయని విధంగా రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసి ఎలాంటి కోతలు లేకుండా చివరి గింజ వరకు మద్దతు ధర ఇచ్చి ధాన్యాన్ని కొను గోలు చేసిందని తెలిపారు.



# మెడికల్ కాలేజీపై ఎన్ఎంసీ అసంతృప్తి

జగిత్యాల, జూన్ 19: జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహణపై జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల విస్తరణలో భాగంగా 2020లో జగిత్యాలలో మెడికల్ కాలేజీకి జాతీయ వైద్య కమిషన్ అనుమతులు మంజూరు చేసింది. అదే ఏడాది ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో 150 సీట్లు కేటాయించారు. జగిత్యాల పట్టణంలోని ఎస్ఆర్ఎస్పీ క్యాంపులో ఆగ్రోస్ గోదాముల్లో మెడికల్ కాలేజీ కోసం 27 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ప్రిన్సిపాల్, స్టాఫ్ గదులు, తరగతి గదులతో 2022 మార్చిలో కాలేజీని ప్రారంభించారు. ప్రస్తుతం మూడో సంవత్సరం బ్యాచ్ కొనసాగుతోంది. కాలేజీకి అనుబంధంగా జిల్లా ఆస్పత్రిని 350 పడకలతో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిగా, మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని 150 పడకలతో అనుబంధంగా కొనసాగిస్తున్నారు. 2023లో ఎంబీబీఎస్ అడ్మిషన్లకు ముందు ఎన్ఎంసీ నిర్వహించిన తనిఖీల్లో కాలేజీ నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. రేకుల గోదాముల్లో కాలేజీ నిర్వహణ, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సరైన వార్డులు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల లేమిపై ఎన్ఎంసీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవలి తనిఖీల్లోనూ ఇవే లోపాలను గుర్తించారు. దీంతో ఈ విద్యాసంవత్సరం ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపుపై అనిశ్చితి నెలకొంది. ఇటీవల ఢిల్లీలో జరిగే విచారణకు ఆరోగ్య శాఖ కార్యదర్శి, వైద్య విద్య సంచాలకులు యూజీ ఎంఈబీ డైరెక్టర్ హాజరు కావాలని ఎన్ఎంసీ ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో కొత్తగా ఏర్పడిన 27 కళాశాలల్లో ఎన్ఎంసీకి అనుగుణంగా వసతులు లేవని తేలింది. ఇందులో జగిత్యాల వైద్య కళాశాల సైతం ఉంది.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలో బయట మందులు, పరీక్షలు రాయవద్దు
- వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

మిగతా 8లో...



## అర్చకుల సమస్యలపై సీం సలహాదారుకు వినతి




**జగిత్యాల, జూన్19, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో ఆలయ అర్చకుల సమస్యలు పరిష్కరించాలని, వారి సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ వీరశైవ అర్చక సమాఖ్య అధ్యక్షులు గుంటి జగదీశ్వర్ గురువారం సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు.వీరి వెంట రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ డా. రియాజ్, రాష్ట్ర ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, ఎస్. ఉమా మహేశ్వర్ లు ఆయన వెంట ఉన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు స్వాధీనం

**- వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**- కోరుట్ల సీఐ సురేష్ బాబు**

**కోరుట్ల జూన్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధిః**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మెట్ పల్లి డీఎస్పీ రాములు, పర్యవేక్షణలో కోరుట్ల సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల పట్టణంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాల మీద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 40 నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను పరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ ఎస్ఐలు శ్రీకాంత్, రామచంద్రం, శ్యామ్ రాజ్, నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ

**సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి.**

**జగిత్యాల, జూన్19, ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణం లో వర్షాకాలం దృష్ట్యా



మురికి గుంతల్లో, నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా మున్సిపల్ పక్షాన దోమల నివారణకు చర్యలు చేపట్టామని జగిత్యాల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంగిలి మహేశ్వర్ రెడ్డి చెప్పారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని 4,8,10,13,30 వార్డుల్లో డ్రైనేజి లు శుభ్రం చేసి,చెత్త, చేదారం తొలగించడమే కాకుండా ఇళ్లల్లో నీటి నిలువలు ఉండకుండదని ప్రజలకు సూచించారు. నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా మున్సిపల్ సిబ్బంది ఆయిల్ బాల్స్ వేసి మందు పిచికారీ చేశారనీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణ, శ్రీకాంత్ , రాము, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# నాచుపల్లి లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్**

**కొడిమ్యాల,జూన్ 19,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్లోని విద్యార్థులకు నోట్ బుక్స్,అరటి పండ్లు,పాఠశాలకు ఐదు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేయడం జరిగింది.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు అంతడుపుల జలెందర్,చిర్ర నవీన్,చిర్ర చింటు,బొడ్డెల్లి భరత్,గుడి రమణారెడ్డి,విక్రమ్,నిఖిల్,గౌతమ్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




# రిజిస్ట్రేషన్ నెంబర్,నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**





**జగిత్యాల, జూన్19,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా, నంబర్ ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా ఇక పై కేసులు నమోదు చేస్తాం అని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు.నెంబర్ ప్లేట్స్ సరిగా లేని 306 వాహనాలను సీజజిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం రోజున మధ్యాహ్నం 4 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి,కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు , సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీ లు చేసారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 306 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని ఎస్పి గారు వాహనదారులకు సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించలని కోరారు.

# వెంకటాపూర్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కోరుట్ల జూన్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధిః** యువనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లడుతూ రాహుల్ గాంధీ కుల, మత, విద్వేషాలను తొలగించి దేశ ఐక్యతను చాటుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినపల్లి సత్యం రావు, బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సంఘని శంకర్, చిట్టీబాబు, విటాల రవీందర్ రెడ్డి, బరకం నర్సయ్య, ఎండి.నభి, కొత్తపల్లి శంకర్, మంద రంజిత్, మంద వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మిచ్చమ్మ ఫౌండేషన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కోరుట్ల జూన్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని మిచ్చమ్మ ఫౌండేషన్ లో గురువారం కోరుట్ల మండల వెంకటాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు ముహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని పిల్లలతో కేక్ కట్ చేయించారు. అనంతరం బుక్స్, పండ్ల పంపిణీ, అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముహమ్మద్ నసీర్ మాట్లడుతూ గాంధీ, నెహ్రూ కుటుంబాలు దేశం కోసం చేసిన త్యాగాలకు వారసత్వం అయినా, పేదప్రజల గొంతుక, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీల త్యాగాలకు, సేవలకు ప్రతిరూపమే మన రాహుల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మిచ్చమ్మ ఫౌండేషన్ ఇంచార్జీ రాజేశ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కోరుట్ల జూన్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సాయిరామ దేవాలయంలో ఆలయ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం నర్సింగరావు మాట్లడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన రాజరెడ్డికి ఘన సన్మానం



**కోరుట్ల జూన్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ మహాసభలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన కోరుట్ల పట్టణానికి చెందిన నేటి ఉదయం తెలుగు డిజిటల్ దినపత్రిక ఎడిటర్ బలిజ రాజరెడ్డిని పలువురు ప్రజా ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, గురువారం పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజరెడ్డి మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య, వనతడుపుల మురళి, ప్రకాష్, ఉయ్యాల శోభన్, సామల వేణుగోపాల్, బద్ది మురళి, కల్లూరి దేవయ్య, పొట్ట లక్ష్మణ్, గురుమంతుల సత్తయ్య, గడేల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక కార్యాచరణను విజయవంతం చేయాలి

## రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి



**గోదావరిఖని, జూన్ 19 (ప్రజాజ్యోతి)**
వంద రోజుల ప్రణాళిక కార్యాచరణను విజయవంతం చేయాలని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఐ ఇ సి కార్యకలాపాల్లో భాగంగా తడి చెత్త,పొడి చెత్త ఇంటి వద్దనే వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించడం,చెత్త రీ సైకిలింగ్,ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కుడ్య చిత్రాలను(వాల్ ఆర్ట్) వేసే పనులు గురువారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రహరీ గోడకు వేసిన కుడ్య చిత్రాలను రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పరిశీలించారు.ఆనంతరం అక్కడే మున్సిపల్ సిబ్బంది,మెప్మా ఆర్ పి లతో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ కుమార స్వామి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,వార్డు అధికారులు, అసిస్టెంట్లు,జవాన్లు,మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

# జూన్ 28న మెగా జాబ్ మేళా



**కోరుట్ల ,జూన్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఈనెల 28వ తేదీన కోరుట్ల కట్కమ్ సంగయ్య ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ తెలిపారు.ఈ జాబ్ మేళా ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు . ఈ జాబ్ మేళాలో 50కి పైగా కంపెనీలు పాల్గొంటాయని, పదవ తరగతి నుండి డిగ్రీ, పీజీ వరకు చదివిన విద్యార్థులందరూ అర్హులేనని అన్నారు.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకుంటున్న యువత %ు=% కోడ్ ద్వారా ఎన్రోల్ కావాలని, మరిన్ని వివరాలకు ఈ నెంబర్లు ఫోన్ చేయాలని కోరారు.
7893636313, 9948335533

# దివ్యాంగుల పెన్షన్ ను 06 వేలకు పెంచాలి



**కోరుట్ల జూన్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధిః**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా దివ్యాంగులకు 04 వేల పెన్షన్ ను 06 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి సంవత్సరన్నర కాలం గడుస్తున్నా పెన్షన్ ను పెంచకపోవడం పట్ల జిల్లా దివ్యాంగ నాయకులు లంకదాసరి దేవదాసు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏ దివ్యాంగుల పట్ల ఏ మాత్రం జాలి చూపకుండా సవతి తల్లి ప్రేమను ఒలకపోస్తుందని ద్వజమెత్తారు. దివ్యాంగులకు ఎలాంటి ఉపాధి చూపకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ దివ్యాంగుల పట్ల స్పందించి, వారి సమస్యలు అడిగి తెలుసుకొని తక్షణమే దివ్యాంగుల సమస్యలు తీర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ, కేంద్రం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారని, ఈ సందర్బంగా దివ్యాంగ నాయకులు ఎంపి అరవింద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలు



**కోనరావుపేట:జూన్.19(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీ పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నాలుగు వేల కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేసి బడుగు బలహీన వర్గాలను యువతను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు మాందాల లింబయ్య, మ్యాకల ప్రభాకర్ రెడ్డి, కరెడ్ల రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు బొర్ర రవీందర్, రాస రవి, దేవరకొండ చారి, వంగపెల్లి శోభన్, కార్తిక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి - నీరుకుల్లలో న్యాయ విజ్ఞాన సదస్సు**



**సుల్తానాబాద్, జూన్ 19(ప్రజా జ్యోతి):** సమాజంలో జరిగే నేరాలు తగ్గాలంటే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీగల్ అథారిటీ సెక్రెటరీ స్వప్న రాణి సూచించారు. గురువారం మండలంలోని నీరుకుల్ల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి మాట్లాడుతూ ముఖ్యంగా నేడు సమాజంలో యువత మద్యపానానికి అలవాటై మత్తులో ఉంటూ తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువతను దారిలో పెట్టాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. అంతేకాకుండా మహిళలు పిల్లల్ని పెంచి వారిని ప్రయోజకులను చేసే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళలు లైంగిక వేధింపులకు, వరకట్న వేధింపులకు బలవుతున్నారని మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని ఫోక్సో కేసు వంటివి నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందని అవగాహన కల్పించారు. నిరుపేదలు న్యాయవాదికి వారి సమస్యలపై ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఉంటే కోర్టులో దరఖాస్తు చేస్తే సంబంధిత వ్యక్తికి ఎలాంటి డబ్బులు లేకుండా న్యాయ సేవాసాధికారిక సంస్థ ఆధ్వర్యంలో వాదించే విధంగా చర్యలు చేపట్టామని సూచించారు. ఫ్రీ లీగల్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్ పట్ల వారికి తిండి పెట్టక బాగోగులు చూసుకోకుంటే తల్లిదండ్రులు రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారికి నెలవారీగా బత్యం చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేస్తారని ఒకవేళ కుటుంబ సభ్యులపై భూమి రిజిస్ట్రేషన్ చేస్తే దానిని రద్దు పరచే అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. చిన్న చిన్న తగాదాల వల్ల జరిగే గొడవలతో కోర్టుల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో. న్యాయవాదులు మామిడిపల్లి శరత్ కుమార్, భాను కృష్ణ, ఝాన్సీ, గ్రామ స్పెషల్ అధికారి సచిన్ కార్యదర్శి సునీత తో పాటు పొ న్నం చంద్రయ్య గౌడ్, దాసరి సతీష్, రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల సుగుణాకర్ కు ఎమ్మెల్యే సన్మానం



**సుల్తానాబాద్ జూన్ 19 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్( ఐ జె యు)పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ రిపోర్టర్, ఆంధ్రజ్యోతి పాత్రికేయులు సాదుల సుగుణాకర్ ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు అనుబంధ సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలలో జిల్లా ఉపాధ్యక్షుడిగా రెండవసారి సాదుల సుగుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ లో ఎమ్మెల్యే విజయ రమణారావు శాలువాలతో ఘనంగా సత్కరించి, సుగుణాకర్ సేవలను కొనియాడారు. గత నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో సుగుణాకర్ కొనసాగుతూ అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి అవి పరిష్కరించేలా కృషి చేశారని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ,కేడీసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరీ మహేందర్, మాజీ సర్పంచ్ ధనాయక్ దామోదర్ రావు తదితరులు కూడా సాదుల సుగుణాకర్ ను సన్మానించి అభినందించారు.. జర్నలిస్టుగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చిగురుమామిడి జూన్ 19 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, దేశంలోని సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రి నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యటించి పూల గణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేసిన మంచి మనసున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్,మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ కుతుబుద్దీన్, కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల జగన్ గౌడ్, పచ్చిమట్ల లక్ష్మి, ముంజ ప్రకాష్ గౌడ్, వంటకాల సంపత్ రెడ్డి, ఎంద్రా అనిల్, బద్దం నారాయణరెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,మహమ్మద్ రసూల్, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి, మాజీ ఎంపీటీసీ చీల లక్ష్మారెడ్డి, కాత తిరుపతి, పచ్చిమట్ల అజయ్ గౌడ్, పూదరి ఎల్ల గౌడ్, కవ్వంపల్లి సంజువ్, జిల్లెల రమేష్, కానవేణి శివకుమార్, ఎనగందుల లక్ష్మణ్, రాజయ్య, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్స్ పంపిణీ

**కొనరావుపేట: జూన్.19(ప్రజా జ్యోతి)**



మండలంలోని కనగర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫార్మ్స్ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడు తూ పాఠశాలలో అన్ని రకాల వసతులు నాణ్యమైన విద్య బోధన అందుతుందన్నారు అలాగే ప్రభుత్వ పరంగా అందిస్తున్న ఉచిత సౌకర్యాలు విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి కోనరావుపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ వంగపెల్లి దేవరాజు బాపురెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ 55 జన్మదిన వేడుకలు

**వీణవంక జూన్ 19: (ప్రజాజ్యోతి)**



వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 55 వ జన్మదినాని పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు అనంతరం మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అండగా నిలబడటం ఆయన దృక్పథం. త్యాగం వారసత్వం మరియు పోరాటం ఆయన తత్వశాస్త్రం.ఆయన వివేకవంతుడు మరియు రేపటి కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు" అని అన్నారు. దేశంలో భారత్ జోడో యాత్ర తో పలు రాష్ట్రాలు తిరుగుతూ కార్యకర్తలు ఉత్తేజపరిచిన నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, సతీష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు మాదాసి సునీల్ , రషీద్,సతీష్ గౌడ్, మధుకర్ రెడ్డి, శ్రీనివాస్ , చేపూరి రాజు, హరీష్ రెడ్డి, అనిల్ రెడ్డి, సిద్దిపల్లి మహిపాల్ రెడ్డి, చొక్కా రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్‌మెన్ లేక ఇక్కట్లు

**లైన్‌మెన్‌ను నియమించండి సార్**

**దుర్షేడ్ రైతులు,ప్రజల ఆవేదన వ్యక్తం**

**కరీంనగర్ రూరల్,జూన్ 19 ,ప్రజాజ్యోతి:**



కరీంనగర్ లో ఇటీవల వీలినమైన దుర్షేడ్ గ్రామం మూడో డివిజన్ లో విద్యుత్ లైన్మెన్ లేక గ్రామ రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మా గ్రామానికి వెంటనే లైన్మెన్ ను నియమించాలంటూ గ్రామ రైతులు,ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,గత రెండు సంవత్సరాల క్రితం లైన్మెన్ గా పని చేసిన మారుతి అనే వ్యక్తి సస్పెండ్ కాగా అప్పటినుండి లైన్ మెన్ లేక ఏదయినా అత్యవసర పరిస్థితి ఏర్పడితే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు విమర్శిస్తున్నారు,విద్యుత్ బిల్లులు కట్టడంలో ఆలస్యమైతే వాళ్ల ఇంటికి వచ్చే విద్యుత్ సరఫరా నిలిపివేయడంలో చూపిస్తున్న శ్రద్ధ లైన్మెన్ ను కేటాయించడంలో లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు,గ్రామంలో విద్యుత్ కు సంబంధించి ఏదైనా సమస్య ఏర్పడినపుడు ప్రైవేటు వ్యక్తులతో మరమ్మతులు చేపిస్తున్నారని వారికి సరైన నైపుణ్యం లేక..ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా మా ఇబ్బందులను గుర్తించి మా గ్రామానికి లైన్మెన్ ను కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

# రూ.20 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**కరీంనగర్ రూరల్,జూన్ 19 ,ప్రజాజ్యోతి:**
మండలంలోని దుర్షేడ్ గ్రామ స్టేజి వద్ద సుడా నిధులు రూ.20 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గురువారం శంఖుస్థాపన చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడిన సమయంలో గ్రామ స్టేజి వద్ద వరద నీళ్ళు షాపులకు,ఇండ్లకు వచ్చి చేరి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని తన దృష్టికి రావడంతో సుడానిధులు కేటాయించి డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, మాజీ సర్పంచ్ గాజుల అంజయ్య,మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు,జగ్గని కనకయ్య,బుర్ర గంగయ్య,గాజుల క్రాంతి,గాదె శివరామ్,బెజ్జంకి శేఖర్,అనుముల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్య వంతులను చేయండి

**ముస్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**జమ్మికుంట, జూన్19( ప్రజాజ్యోతి) :**
జమ్మికుంట ముస్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ముస్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అర్పిలను ఆదేశించారు. గురువారం అర్పిలతో ప్రత్యేక సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మెప్మా అర్పిలు ప్రతి సమాఖ్య మీటింగ్ లో, సంఘం మీటింగ్ లో ఒక ప్రత్యేక అంశంగా డ్రై డే అనే కార్యక్రమాన్ని చేర్చి, ప్రతి ఒక్కరికి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ ల మధ్యలో, కొబ్బరి బొండాలలో, కూలర్ లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్ర పర్చాలని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయంపై అర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్సిపల్ ఏఈ వికాస్, సి.ఎల్.అర్పిలు మంజుల, జ్యోతి, టి.ఎల్.ఎఫ్.ఆర్పీ సరళ, అర్పిలు పలువురు పాల్గొన్నారు.

## టీబీ పై అవగాహన

**కోనరావుపేట:జూన్.19(ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ఛాంపియన్లకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. టీబీ చాంపియన్లకు వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించి టీబీ ఇన్ఫెక్షన్లు తగ్గించి,పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.టీబీ మందులను వాడి వ్యాధిని తగ్గించుకున్న టీబీ ఛాంపియన్లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు.టీబీ మరణాలను తగ్గించడంలో సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పీఓ టీబీ డాక్టర్ అనిత,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుమాధవ్, ఇంపాక్ట్ ఇండియా జిల్లా అధికారి శ్రీనివాస్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

# భూ సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలి

**భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి 2025చట్టం..**

**ముదిమాణిక్యం రెవెన్యూ సదస్సులో చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..**

**చిగురుమామిడి జూన్ 19(ప్రజా జ్యోతి)**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతిలో భూ సమస్యలు లేని మండలంగా చిగురుమామిడి మండలాన్ని తీర్చిదిద్దాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి రెవిన్యూ అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాలా ఏళ్లుగా భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయారని,భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం 2025ను తీసుకువచ్చిందని భూ సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, రెవెన్యూ సదస్సుల అనంతరం మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తహసిల్దార్ సూచించారు.భూభారతి రెవెన్యూ సదస్సులు అనంతరం రైతులు



ఇచ్చిన దరఖాస్తులను రెవెన్యూ బృందం సహకారంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతుబుద్దీన్,ఆర్ఐలు అరుణ్ కుమార్,తారా దేవి,మాజీ ఎంపిటిసి చీల లక్ష్మారెడ్డి,రైతులు పచ్చిమట్ల జగన్ గౌడ్,వంటకాల సంపత్ రెడ్డి,పచ్చిమట్ల లక్ష్మి,ముంజ ప్రకాష్ గౌడ్,బోయిని శ్రీనివాస్,మహమ్మద్ షాబుద్దీన్, పూల లచ్చిరెడ్డి, దొబ్బల బిక్షపతి,కాత తిరుపతి, పచ్చిమట్ల అజయ్ గౌడ్, పూదరి ఎల్ల గౌడ్, మహమ్మద్ రసూల్, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల రమేష్, నారాయణరెడ్డి,ఎంద్రా అనిల్, జేరిపోతుల వెంకట్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎంపీటీసీ కత్తుల రమేష్ యాదవ్..

**- స్థానిక ఎన్నికలకు ముందు రాజీనామాపై మండలంలో చర్చ**

**- పార్టీ నిర్ణయాలపై అలకనా, వ్యక్తిగత కారణాల - బిఆర్ఎస్ పార్టీలో పట్టున్న లీడర్ రాజీనామాపై కార్యకర్తల ఆందోళన**



**చిగురుమామిడి జూన్ 19 (ప్రజా జ్యోతి)**
స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైన తరుణంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ కత్తుల రమేష్ యాదవ్ రాజీనామా చేయడంపై నియోజకవర్గంలో జోరుగా చర్చ మొదలైంది.తన వ్యక్తిగత సమస్యలతోనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశానని కత్తుల రమేష్ యాదవ్ మీడియాకు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీలో ఎంతో ఉత్సాహంతో పనిచేస్తూ, మండలంలోనే బలమైన నాయకుడిగా కత్తుల రమేష్ యాదవ్ కు మంచి పేరు ఉంది. అయితే బిఆర్ఎస్ పార్టీలో ఏం జరిగిందో...ఏమో తెలియదు కానీ అకస్మాత్తుగా రమేష్ యాదవ్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించడంతో పార్టీ కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తుంది. రాజీనామా కు పార్టీ నిర్ణయాలపై అలకబూనర,వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా అని మండలంలో చర్చించుకుంటున్నారు. తాను మాత్రం భవిష్యత్తులో ఏ పార్టీలో చేరబోనని, కేవలం తన యాదవ కుల సంఘానికి మాత్రమే పని చేస్తానని రమేష్ యాదవ్ వెల్లడించారు.మండలంలో ఓటు బ్యాంకు ఉన్న యాదవ కులానికి చెందిన రమేష్ యాదవ్ రాజీనామా చేయడంపై మండలంలో గుస మొదలైంది.రమేష్ యాదవ్ రాజీనామాకు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అసత్యపు ఆరోపణలపై జిల్లా కలెక్టర్, కమిషనర్ అఫ్ పోలీస్‌కి ఫిర్యాదు

**- సుపారీ గ్యాంగ్ తో తనను చంపే ప్రయత్నం చేసారని ఆరోపణ**

**- బోయిని సమ్మయ్య కొరపల్లి మాజీ సర్పంచ్**

**జమ్మికుంట, జూన్19( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామం లో జూన్ 17న తనపై కక్షపూరితమైన రాజకీయంగా గిట్టని కొందరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ధరణిలో అక్రమంగా భూములు కబ్జా చేశానంటూ, ఫ్లెక్సీలో ముద్రించి ప్రదర్శన చేసిన విషయంలో జిల్లా అధికారులైన జాయింట్ కలెక్టర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కి ఫిర్యాదు చేశానని బోయిని సమ్మయ్య తెలిపారు.

కొరపల్లి గ్రామంలో భూభారతి కార్యక్రమం సందర్భంగా ఫ్లెక్సీ పట్టుకొని నాపై ఆరోపణలు చేస్తున్న వారికి నాకు ఎలాంటి భూ వివాదాలు లేవని, కేవలం రాజకీయంగా నన్ను దెబ్బ కొట్టాలని కుట్రలో భాగంగా కొందరు వ్యక్తులు నాపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అసత్యపు ఆరోపణలతో నన్ను మానసిక వేదనకు గురి చేస్తూ, నా పౌరహక్కులను, నా ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నరాని,నన్ను సమాజంలో చెడు వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం వారు చేస్తున్నారని తెలిపారు. తన భూములు కాపాడుకోవడానికి హైకోర్టు లో కేసులు వేశానని, హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ తన పేరును డ్యామేజ్ చేయాలని, తనపై దాడికి ప్రయత్నిస్తూన్నారని, అన్నారు. అంతేకాకుండా సుపారి గ్యాంగ్ తో నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నరని ఆరోపించారు.

అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మరియు డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ స్థాయి అధికారులతో విచారణ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని పిర్యాదు లో కోరినట్లు తెలిపారు.

# వర్షాల కోసం రైతులు ఆందోళన చెందవద్దు

## కెవికె సేంద్రీయ విభాగ శాస్త్రవేత్త జె. విజయ్



**జమ్మికుంట, జూన్19( ప్రజాజ్యోతి ):** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో కి ముందుగా ప్రవేశించడం వల్ల ముందుగానే వర్షాలు కురవడంతో రైతులు దుక్కులు తయారు చేసి ప్రత్తి విత్తనాలను విత్తుకున్నారని, విత్తనాలు మొలకెత్తిన తర్వాత ఆశించిన స్థాయి లో వర్షాలు పడకపోవడం తో మొలకలు ఎండిపోతున్నాయని రైతు సోదరులు ఆందోళన చెందుతున్నారని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం సేంద్రీయ విభాగ శాస్త్రవేత్త జె. విజయ్ తెలిపారు. గురువారం కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పరిస్థితులలో కొన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లైతే ప్రస్తుతం నెలకొన్న బెట్ట పరిస్థితుల నుండి ప్రత్తి పంటను కాపాడుకోవచ్చని అన్నారు.పత్తి విత్తనాలు విత్తుకోవడానికి జూలై 15 వరకు సమయం ఉన్నందున రైతులు, తేలికపాటి నేలల్లో 50-60 మి.మీ వర్షపాతం %d% బరువైన నేలల్లో 60-75 మి.మీ వర్షపాతం కురిసిన తర్వాత లేదా నేల 15-20 సెం. మీ లోతు వరకు తడిగా ఉన్న తర్వాత మాత్రమే విత్తుకోవాలి.వర్షాధారంగా పండించే పత్తిని ఎత్తైన బోదల మీద విత్తినపుడు అధిక వర్షాలను మరియు నీటి ఎద్దడిని తట్టుకునే అవకాశం ఉంటుంది. బెట్ట పరిస్థితులలో బోదె వెంట ఉన్న మొక్కలకు ఎక్కువ కాలం తేమ అందుబాటులో ఉండటం జరుగుతుంది, తద్వారా పంట కొంత బెట్టను తట్టుకొని కూడా మంచి దిగుబడి ఇస్తుందని అన్నారు. ప్రత్తి కొన్ని చోట్ల మొలక దశలో ఉంది. ఆ ప్రాంతాలలో నీటి వసతి ఉన్న చోట కాలువల ద్వారా లేదా అవకాశం ఉన్న చోట డ్రిప్ పద్ధతి లో తుంపర్ల పద్ధతిలో నీటి ని అందించాలి..విత్తనం మొలవని చోట 10 రోజులలో మరల విత్తనాన్ని నేలలో తేమ ఉన్నపుడు పెట్టుకోవాలి.విత్తనం మొలచిన 15-20 రోజులలోపు ఎక్కువ మొక్కలు ఉన్నచోట తీసి, కుదురుకు ఒక మొక్క మాత్రమే ఉంచాలి. తరువాత గొర్రు, గుంటకలతో అంతరకృషి చేసినప్పుడు మొక్కల చాళ్ళ వెంట బోదెలు ఎక్కించాలి. నీటి వసతి లేని ప్రాంతాలలో పై పాటుగా 19:19:19 లేదా మల్టీ-కె వంటి పోషకాలను లీటర్ నీటికి 5 గ్రాముల చొప్పున వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. అవకాశం ఉన్న చోట %చీ-ా-ఖ% జీవన ఎరువులను లీటర్ నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలి.పై పాటుగా వేయు నత్రజని, పోటాష్ లను యూరియా మరియు మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రూపంలో అందించాలి. ఒక ఎకరాకు ప్రతిసారి 25 కిలోల యూరియా మరియు 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ లను 4 సార్లు- 20,40,60,90 రోజులకు అందించాలి.ప్రత్తి విత్తిన 24-48 గంటలలోపు మొదటి దశలో వచ్చే కలుపు నివారణకు పెండిమిథాలిన్ అనే కలుపు మందును ఎకరాకు 1.2 లీటరు చొప్పున 200 లీటర్ల నీటిలో- లీటరు నీటికి 6 మి.లీ చొప్పున కలిపి చేతి పంపుతో చేనంత సమంగా తడిచేటట్టు పిచికారి చేయాలి.భూమిలో సరియైన పదను/ తేమ ఉన్నప్పుడే పిచికారి చేసిన గడ్డి మందు చాలా సమర్థ వంతంగా పనిచేసి, కలుపును నివారిస్తుంది.ప్రత్తి మొలకెత్తిన నెల రోజులకు చేనులో వచ్చు లేత గడ్డి మరియు వెడల్పాకు గల కలుపు నివారణకు క్విజలోఫాప్ ఇథైల్ (టర్గా సూపర్) 400 మి.లీ లేదా ప్రోపాక్విజాఫాప్ (ఎజిల్) 250 మి.లీ, మరియు పైరిథియోబ్యాక్ సోడియం (హిట్ వీడ్) 250 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారి చేయాలని అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ..



**జమ్మికుంట, జూన్19( ప్రజాజ్యోతి):** దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ,ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,యువజన విభాగం,మహిళా అధ్యక్షురాలు,యువజన కాంగ్రెస్,ఎస్సీ ఎస్టీ మైనారిటీ సేవాదళ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్19( ప్రజాజ్యోతి):** జమ్మికుంట భవిత వికలాంగుల పాఠశాలలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏఐ సీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పండ్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచరని రెండు సార్లు ప్రధాన మంత్రి అయ్యే అవకాశం ఉన్న కూడా ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ గారిని ప్రధాన మంత్రి చేసిన ఘనత రాహుల్ గాంధీ గారికే దక్కుతుంది అని అన్నారు భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి పేద అట్టడుగు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, కార్యదర్శి దొడ్డె సంధ్య, పింగిలి చైతన్య, అసెంబ్లీ కార్యదర్శి పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, పైడిపల్లి వెంకటేష్, నాయకులు జావిద్, సూర్య రెడ్డి, బండి పవన్, అష్రఫ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో పట్ట పగలు లక్ష రూపాయలు చోరీ



చొప్పదండి, జూన్ 19(ప్రజా జ్యోతి): చొప్పదండి యూనియన్ బ్యాంకు లో డ్రా చేసి తన బైక్ లో పెట్టిన లక్ష రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని స్థానికుడు బండారి మల్లేశం వాపోయారు. ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలోని ఒక కిరాణా దుకాణంలో సామాను కొనేందుకు బండి నిలిపానని తెలిపారు. దుకాణంలో సామాను కొని తిరిగి బండి వద్దకు వచ్చి చూడగా డబ్బు మాయమైందని చెప్పారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. కాగా 15 రోజుల క్రితం కూడా ఇదేవిధంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట 40 వేల రూపాయలు దొంగతనం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనల వల్ల బ్యాంక్ ఖాతాదారులు భయాందోళనలకు గురవుతున్నారు.

## బాలేశివప్రసాద్ మరెన్నో పదవులు అధిరోహించాలి

### మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి



**కారువ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 19**

టి యు డబ్ల్యు జె జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బాలే శివప్రసాద్ మరెన్నో పదవులు అధిరోహించాలని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్యలు అన్నారు కాల్వ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోవ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో గురువారం రోజున ఆయనను శాలువా పూలమాలలతో పలువురు నాయకులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘాజన వీణ సదయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీంఖాన్ మాజీ సర్పం ఛీ ఆ టీకం శంకరయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీలు బంగారు రమేష్ మొగిలి సదానందం జనగామ రవి గీసరాజు ఆషాడపు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంటలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్19( ప్రజాజ్యోతి):** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ జాతీయ చైర్మన్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చిన వదిలేసి ఈ దేశ ఆర్థిక ప్రతిష్ట కోసం మన్మోహన్ సింగ్ కి ప్రధానమంత్రిగా చేసి ఆర్థిక వ్యవస్థను చక్కపెట్టే కార్యక్రమం చేశారు.. జోడోయాత్ర తో దేశం మొత్తం పాదయాత్ర చేసి ఇప్పుడున్న నిరుపేద కుటుంబాల కోసం ఎలాంటి సంస్కరణలు తీసుకురావాలని తెలుసుకొని ఈ దేశంలో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆ ప్రాంతంలో తన ఆలోచన విధానాలతోని ఆ రాష్ట్రాల్లో ముందుకెళుతున్నాయని, రానున్న రోజుల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ అయితారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్య, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక - శివకుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, మాజీ కౌన్సిలర్స్ దేశిని సదానందం, శ్రీహరి, పిట్టల రమేష్, సీనియర్ దొడ్డె సదానందం, కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పాతకాల అనిల్, లింగారావు, పోతుల శ్రీనివాస్, మైస మహేందర్, పోతిరెడ్డి మల్లయ్య, ఎండి సలీం, యువజన నాయకులు దొడ్డే నవీన్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఎండి రహీం ఖాన్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలి

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 19**



కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారుగురువారం రోజున జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ సబ్బని రాజమల్లు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గీత రాజు ఎనగంటి రవి తదితరులు పాల్గొన్నారు

## పిల్లలు ఎదుగుదలలో అంగన్వాడి కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తాయి

**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన**

**పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డులో అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), **జూన్-19:**



పిల్లలు ఎదుగుదలలో అంగన్వాడి కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తాయని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన తెలిపారు .గురువారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డులో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఎగబిర్యానీ పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన మాట్లాడుతూ, అంగన్ వాడీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పిల్లలకు ప్రీ స్కూల్ విద్య పోషకాహారం, ఆరోగ్య సంరక్షణలో సేవలందిస్తూ విద్య, సామాజిక అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఆట పాటలతో పిల్లలకు కావాల్సిన చదువుతో పాటు, పిల్లల ఎదుగుదలకు బలమైన ఆహారం బాల్య దశలోనే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, సిడిపిఓ కవిత, సూపర్వైజర్ ప్రేమలత, టీచర్లు స్వరూప, రేఖ, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 19**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో గురువారం రోజున కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంకసరయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు - టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య**



**జమ్మికుంట,జూన్19( ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వర్తించిన పాత్ర కీలకమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని అన్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం జనగామలోని గాయత్రి గార్డెన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పాలకుల పక్షం కాదని, ఈ సంఘం ఏ ఒక్క పత్రికకు,పార్టీకి అనుబంధం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని యూనియన్ సంస్థగా మార్చి తమ స్వప్రయోజనాల కోసం జేబు సంస్థగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జనగామ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. సన్నాహక కమిటీ కన్వీనర్ నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, జనగామ జిల్లా కార్యదర్శి ఎనమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్-19:**
పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టి.జి.డబ్ల్యూ.ఐ.డి.సి, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టి.జి.డబ్ల్యూ.ఐ.డి.సి. ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జడ్పిహెచ్ఎస్ రామగుండం పాఠశాలకు 40 లక్షలు సిఎస్ఆర్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు వెంటనే ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు వారం రోజులలో ప్రారంభం కావాలని అన్నారు. టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి చేపట్టిన పెద్దపల్లి ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఫస్ట్ ఫ్లోర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించినట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే సంబంధిత చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. జిజిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 98 లక్షలతో మరమ్మత్తు పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రతిపాదనలు పక్కాగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.అనంతరం నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో బయట మందులు, పరీక్షలు రాయవద్దు**

**వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్-19: సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు డయేరియా నియంత్రణ పై తీసుకునే చర్యల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు చిన్నప్పటి నుంచి వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కుని ఉండటం నువ్వంటే అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డయేరియా నియంత్రణ పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ఒకరికి ఆరోగ్యం పాడైతే మిగిలిన పిల్లలకు కూడా త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, వైజాగ్ అధికారులు వారి పరిధిలో ఉన్న హాస్టల్స్ ను రెగ్యులర్ గా విజిట్ చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం గ్రామంలో 30 ఇండ్లు తిరిగి పూర్తి స్థాయిలో డ్రై డే పాటించేలా చూడాలని, గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు బయట మందులు, పరీక్షలు రాయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. రామగుండం ప్రాంతంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలని అన్నారు. క్రిటికల్ కేసులను గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే ద్వారా షుగర్ బిపి ఉన్న ప్రజలను గుర్తించి వారికి ప్రతినెల మందులు అందించాలని, డయాబెటిస్ ను తేలికగా తీసుకుంటే వచ్చే నష్టాలను ప్రజలకు వివరించాలని అన్నారు. టీబి పేషెంట్ లకు ప్రతి నెలా మందులు, పౌష్టికాహారం కోసం స్వచ్ఛంద సంస్థల ద్వారా కిట్ లను అందించాలని అన్నారు. జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్.ఎం.ఓ లు సీజనల్ వ్యాధులకు అందించాల్సిన వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రులలో అనుమతులు లేకుండా వైద్యులు, నర్సు, ఏఎన్ఎం గైర్హాజరు కావడానికి వీలు లేదని అన్నారు. విధులకు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని అన్నారు. వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి తీర్చిదిద్దాలి

**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన**

**గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు**

**ఆపరేషన్ ముస్కాన్ క్రింద రెస్క్యూ చేసిన పిల్లలకు సరైన పునరావాసం కల్పించాలి**

**బాలల హక్కుల సంరక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్-19: మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన తెలిపారు. గురువారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బాలల హక్కుల సంరక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాల నుంచి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం, 6 సంవత్సరాల లోపు పిల్లలకు అందించే పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన మాట్లాడుతూ, జిల్లాలో బాల్య వివాహాలను నివారించేందుకు పెద్దపెల్లి జిల్లాలో అధికారులు అద్భుతంగా పని చేస్తున్నారని,మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం జిల్లాలో పకడ్బందిగా అమలు చేయాలని, ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగడానికి వీలు లేదని, ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు స్కానింగ్ సెంటర్ల పై గట్టి నిఘా పెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో బాలల హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లలకు మంచి రుచికరమైన పౌష్టికాహారం నాణ్యతకు అందించేలా చూడాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం క్రింద బాల కార్మికుల పనిచేసే పిల్లలను గుర్తించి వారికి సరైన పునరావాసం కల్పించాలని అన్నారు. జిల్లాలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల వివరాలు సేకరించి ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా గురుకులాలో చేర్పించామని అధికారులు తెలిపారు. పిల్లల పై జరిగే అఘాయిత్యాల నివారణకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్, జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, ఎ సి పి, లు కృష్ణ, రమేష్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజలు పెద్ద ఎత్తున యోగా దినోత్సవంలో పాల్గొన్నాలి**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూన్-19: జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో అధికారికంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జూన్ 21న ఉదయం 7.30 గంటలకు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కూనారం రోడ్డు లోని ఆర్.కే గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని యువత, మహిళలు, ఉద్యోగులు, కళాకారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కలిగి ఉండాలి..**

**గోదావరిఖని 1 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి)**



జూన్ 19 ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని,పిల్లలకు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ద్వారా వారు భవిష్యత్తు లో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారు అనే ముఖ్య ఉద్దేశ్యం తో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో రెయిన్ బో ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నప్పటి నుండే పిల్లలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ద్వారా వారు చిన్నప్పుడు నేర్చుకున్న ట్రాఫిక్ నియమాలు, వారి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు పాటించే విధంగా మరియు వారికీ భవిష్యత్తు లో ఉపయోగకరంగా ఉంటాయి అని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు నిర్వర్తించే ట్రాఫిక్ విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లకలిగే నష్టాలు, రోడ్ సేఫ్టీ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించి సురక్షితంగా గమ్యస్థానాల చేరడం, వాహనదారుల భద్రత రక్షణ పోలీస్ బాధ్యత గా ప్రమాద రహిత ప్రాంతంగా మార్చడం కోసమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి విద్యార్థుల చేత గులాబీ పువ్వులు అందచేసి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ సిబ్బంది రెయిన్బో స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వరంగల్ సిటీ, జూన్19(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శివనగర్ అంగన్వాడీ (అండర్ బ్రిడ్జి) కేంద్రంలో కాంగ్రెస్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలు, గర్భిణీల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు రావుల విజయ రాంచందర్, రాధిక, నాయకులు పట్టూరి సుధాకర్, తిరునగిరి వెంకన్న, తొగరు కృష్ణ, రాజు, శ్రీధర్, మధు, అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు వాణిశ్రీ, ఉమాదేవి, నిర్మల, అనూష, ఇశ్రాల్ తదితరులు పాల్గొన్నారు.

